నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

అంతరాత్మయందు నానందమునగున్న
కలనైనగూడ కలత రాదు
బ్రతుకు నెపుడుగూడ బాధగా గడుపగా
చావువరకునైన శాంతి రాదు

మీ
విజయ ప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 154 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 1-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00




## భారత్‌ను టార్గెట్ చేయండి..

- యూరప్ దేశాలను కోరిన అమెరికా..!

**వాషింగ్టన్ :** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని బూచిగా చూపి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీగా సుంకాల భారాన్ని మోపారు. ప్రస్తుతం భారత దిగుమతులపై అమెరికాలో 50 శాతం టారిఫ్‌లు అమలులో ఉన్నాయి. ఈ క్రమంలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తమలాగే భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని యూరప్ దేశాలను వైట్‌హౌస్ కోరినట్లు సమాచారం. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం ఆపకపోతే అమెరికా మాదిరిగానే భారత్‌పై సుంకాలను పెంచాలని ట్రంప్ యంత్రాంగం యూరప్ దేశాలను కోరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆంక్షలు విధించడంతోపాటు భారత్ నుంచి చమురు, గ్యాస్ కొనుగోలును నిలిపివేయాలని కోరినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే విషయంపై చర్చించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో -మిగతా 2 లో

# కల్వకుంట్ల కాదు..
# కల్వకుండా




**బీసీ రిజర్వేషన్లపై చిలువలు, పలువలు చేయొద్దు**

- ‘బీసీ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవద్దు
- బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం బీసీల రిజర్వేషన్లకు గుదిబండగా మారింది
- ‘తాను చెడ్డ కోతి వనమల్లా చెడగొట్టినట్టు’ కేసీఆర్ వ్యవహారం
- అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పై సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్**

కేసీఆర్‌ది కల్వకుంట్ల కాదు ఎవరినీ కల్వకుండా చేసే కుటుంబమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. అందుకే బీసీ బిల్లుకు అడ్డు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలు.. హిందువులు కలవకుండా, బీసీలు.. ఓసీలు కలవకుండా, ఎస్సీలు.. ఎస్టీలు కలవకుండా చూడటమే కల్వకుంట్ల కుటుంబ లక్ష్యమని రేవంత్ ఎద్దేవా చేశారు. ఆదివారం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యుల విమర్శలపై సీఎం స్పందించారు. బీసీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదిస్తే కేంద్రం మీద ఒత్తిడి తెచ్చే అవకాశం -మిగతా 2 లో

## ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తాం



- సరిహద్దులో శాంతి, సుస్థిరత నెలకొన్నాయి
- జిన్‌పింగ్‌తో మోడీ గంటకు పైగా భేటీ
- శాంతి, అభివృద్ధికి దోహదం
- ఎస్‌సీఓ సమావేశంలో జిన్‌పింగ్

**తియాంజిన్**

పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా చైనాతో సంబంధాలను పెంచుకునేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉన్నదని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) నేతల సదస్సుకు ముందు ఆయన ఆదివారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. కజన్‌లో గత సంవత్సరం జరిగిన సమావేశంలో ఫలప్రదమైన చర్చలు జరిపామని, ద్వైపాక్షిక సంబంధాలకు అవి సానుకూల దిశను అందించాయని జిన్‌పింగ్‌కు తెలిపారు. మోడీ అభిప్రాయంతో జిన్‌పింగ్ ఏకీభవించారు. ‘గత సంవత్సరం కజన్‌లో విజయవంతంగా జరిగిన సమావేశం కారణంగా భారత్-చైనా సంబంధాలు పున్ణప్రారంభమయ్యాయి. -మిగతా 2 లో



## చర్చ అసెంబ్లీలో కాదు.. పార్లమెంటులో జరగాలి

- సీఎంకు దమ్మంటే జంతర్‌మంతర్ వద్ద ఆమరణ దీక్ష చేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- విమర్శలు మాని రిజర్వేషన్లకు మద్దతివ్వండి : బీఆర్ఎస్, బీజేపీలకు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం విజ్ఞప్తి
- అన్ని పార్టీలు కలిసి రావాలి: కూనంనేని
- బీసీ రిజర్వేషన్లపై శాసనసభలో వాడివేడి చర్చ

**హైదరాబాద్**

ఎన్ని రాజకీయ విమర్శలు చేసినా బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. శాసనసభ వర్షాకాల సమావేశాల్లో రెండోరోజైన ఆదివారం పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడుతూ ఈ బిల్లు మన పరిధిలో లేదని తేల్చి చెప్పారు. 42శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ -మిగతా 2 లో

## కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్
# అన్నీ కేసీఆరే

**అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

- సీడబ్ల్యూసీ అనుమతి లేకుండానే కాళేశ్వరం కట్టారు
- పీసీ ఘోష్ కమిషన్ విచారణలో తేలింది ఇదే
- రూ.1.47 లక్షల కోట్లకు పెరిగిన అంచనా
- విద్యుత్ బకాయిలు రూ.9,735 కోట్లు
- డ్యామ్‌కు, బ్యారేజీకి తేడా లేదు
- సిగ్గులేకుండా కోర్టుకెళ్లారు
- సభ్యుల సూచన మేరకే చర్యలంటూ వ్యాఖ్య




**హైదరాబాద్ ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాళేశ్వరం ప్రాజెక్టుకు కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ అన్నీ కేసీఆరేనని, న్యాయవిచారణ కమిషన్ తేల్చిందిదేనని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. సీఎం హెూదాలో కేసీఆర్ ఇంజినీర్‌లా వ్యవహరించి సాంకేతిక అంశాల్లో జోక్యం చేసుకున్నారని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ రిపోర్టుపై ఆదివారం స్పీకర్ బి.ప్రసాద్‌కుమార్ అసెంబ్లీలో చర్చకు అనుమతిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్, కాళేశ్వరం ప్రాజెక్టుకు కర్త, కర్మ, క్రియా అన్నీ కేసీఆరే, మేడిగడ్డ అయన వ్యక్తిగత నిర్ణయమన్నారు. సీడబ్ల్యూసీ అనుమతి లేకుండానే కాళేశ్వరం ప్రారంభించినట్టు కమిషన్ నివేదికలో పేర్కొంద న్నారు. ”ఉద్దేశ్యపూర్వకంగానే -మిగతా 2 లో



## సెప్టెంబర్‌లో మరింత వర్షపాతం

- ఆకస్మిక వరదల ముప్పు
- ఐఎండీ అంచనా

**న్యూఢిల్లీఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** : మనదేశంలో సెప్టెంబర్ నెలలో మరింతగా వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం లాంటి సంఘటనలు చోటుచేసుకుంటాయని హెచ్చరించింది. ఆదివారం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ మీడియా సమావేశంలో ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్ర మాట్లాడుతూ సెప్టెంబర్‌లో కురవనున్న భారీ వర్షాలు ఉత్తరాఖండ్‌లో కొండ చరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలకు దారితీస్తాయని చెప్పారు. దక్షిణ హర్యానా, ఢిల్లీ, ఉత్తర రాజస్థాన్‌లో -మిగతా 2 లో

## ప్రజాగ్రహానికి దిగొచ్చిన ఇండోనేషియా సర్కారు

- ఎంపీలకు ఇటీవల కల్పించిన ప్రయోజనాలు రద్దు



**జకార్తా**

ఇండోనేషియా ప్రభుత్వం ప్రజాగ్రహానికి దిగొచ్చింది. పేదల సంక్షేమానికి కోత పెడుతూ.. పార్లమెంట్ సభ్యులకు అధిక జీతాలు, ఇంటి అద్దెలు పెంచడంపై దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు పెల్లుబుకుతున్నాయి. ఆదివారం ఆర్థిక మంత్రి ముల్యాని ఇంద్రావతి ఇంటిని కొందరు ఆందోళనకారులు లూటీ చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో అధ్యక్ష భవనంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులకు ఇస్తున్న జీతాలు, ఇంటి అద్దెలను తగ్గిస్తున్నామని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మంత్రి ఇంటిపై జరిగిన దాడిని ఖండించారు. -మిగతా 2 లో

## ఘోష్ కమిషన్ నివేదిక చిత్తుకాగితం




- ఇది కక్షసాధింపు చర్యల్లో భాగమే
- వరదల్లో కాంగ్రెస్ బురదరాజకీయం
- 8 బీ,8 సీ ప్రకారం మాకు నోటీసు ఇవ్వలేదు
- చట్టబద్ధంగా విచారణ జరగనందునే హైకోర్టుకెళ్లాం
- స్టే రావొద్దనే ప్రభుత్వం సుప్రీంలో కేవియట్ దాఖలు
- ఆర్థిక అవకతవకలు ఒట్టిమాటే : అసెంబ్లీలో మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్**

పీసీ ఘోష్ కమిషన్ నివేదిక డొల్ల అనీ, ఒక చిత్తు కాగితమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి హరీశ్‌రావు విమర్శించారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ నివేదిను రూపొందించారని అన్నారు. ఆదివారం అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. భారీ వర్షాలు, వరదలతో ప్రజలు అనేక బాధలు పడుతున్నారని అన్నారు. ఈ సమయం లో కాంగ్రెస్ ప్రభుత్వం బురద రాజకీయం చేస్తున్నదని -మిగతా 2 లో

## శ్రీశైలం 10 గేట్లు ఎత్తివేత



- ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతోజలకళ
- 2,16,520 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల

**మహబూబ్‌నగర్ ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో తెలుగు రాష్ట్రాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలకళను సంతరించుకుంటు న్నాయి. ఈ నేపథ్యంలో శ్రీశైలం ప్రాజెక్టుకు ఆదివారం ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగింది. దాంతో ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తి 2,16,520 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఇన్‌ఫ్లో 3.40 లక్షల క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 3.12 లక్షల క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, -మిగతా 2 లో

# కల్వకుంట్ల కాదు.. కల్వకుండా

(మొదటి తరువాయి)

ఉంటుందన్నారు. బిల్లుపై చర్చకు ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ వచ్చి ఉంటే ఆయన పెద్దరికం నిలిచేదని చెప్పారు. 'తాను చెడ్డ కోతి వనమల్లా చెడగొట్టినట్టు' కేసీఆర్ వ్యవహారం ఉందన్నారు. కేసీఆర్ ఒత్తిడికి లొంగకుండా బిల్లుకు మద్దతు తెలపాలని గంగుల కమలాకర్‌ను కోరారు. రాజకీయ వివాదాలకు తావివ్వకుండా, ఆరోపణలు చేయకుండా మంచి ఉద్దేశంతో తెచ్చిన బిల్లుకు మద్దతివ్వాలని కోరారు. 'బీసీ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవద్దు. ఈ ఒక్క విషయంలోనన్నా కేసిఆర్ ఒత్తిడికి లొంగొద్దు. నువ్వేం వాళ్లకు భయపడకు మిత్రమా. మనం పాత మిత్రులమే కదా. నీకు తెల్వంది ఏముంది. వాళ్లకు ఇష్టం లేదు. వాళ్ల పోకడలు ఎట్లుంటయో నీకు తెల్వదా. నేను చెప్పాల్నా. నాకు వాళ్ల గురించి చానా తెలుసు.. కాబట్టే కర్రు కాల్చి వాత పెట్టి ఇక్కడొచ్చి కూర్చున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం బీసీల రిజర్వేషన్లకు గుదిబండగా మారిందని విమర్శించారు. ఆ అడ్డంకులను తొలగించేందుకు ఆర్డినెన్స్ తెచ్చామన్నారు. బీఆర్ఎస్ తెర వెనుక ఉండి దాన్ని ఆమోదం పొందకుండా కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై చర్చించేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలంటూ ఐదుసార్లు ప్రధాని మోడీకి లేఖ రాసినా ఆయన స్పందించలేదన్నారు. అందుకే బీసీ రిజర్వేషన్లపై తాము ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తే వివిధ పార్టీలకు చెందిన 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారు కానీ రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని విమర్శించారు. కడుపులో కావాల్సినంత విషం పెట్టుకుని బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడుతున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భారత్‌ను టార్గెట్ చేయండి..

(మొదటి తరువాయి)

ఇటీవల ట్రంప్ భేటీ అయ్యారు. యుద్ధం ముగించేందుకు అగ్రరాజ్యాధిపతి తీసుకుంటున్న చర్యలకు కొంతమంది యూరోపియన్ నాయకులు మద్దతు పలికినట్లు సమాచారం. అయితే భారత్‌కు వ్యతిరేకంగా ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాలపై యూరోపియన్ దేశాలు మౌనంగా ఉన్నాయి. సుంకాలు విధించడాన్ని సమర్థించలేదు. అలా అని తప్పుబట్టలేదు. ఈ క్రమంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని ట్రంప్ పరిపాలనాధికారులు కోరడం గమనించాల్సిన విషయం.

## ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తాం

(మొదటి తరువాయి)

రెండు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి, సహకారం కొనసాగుతున్నాయి' అని ఆయన చెప్పారు. గత సంవత్సరం అక్టోబర్ 23న కజన్‌లో జరిగిన బ్రిక్స్ నేతల సదస్సు సందర్భంగా ఇరువురు నాయకులు భేటీ అయిన విషయం తెలిసిందే. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ మధ్య గత సంవత్సరం డిసెంబరులో జరిగిన సమావేశాన్ని మోడీ ప్రస్తావించారు. సరిహద్దు నిర్వహణపై రెండు దేశాల ప్రత్యేక ప్రతినిధులు ఒక ఒప్పందానికి వచ్చారని చెప్పారు. సరిహద్దులో నిస్సైనికీకరణ జరిగిన తర్వాత ఇప్పుడు శాంతి, సుస్థిరత నెలకొన్నదని తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాలను స్థిరంగా ఉంచేందుకు తీసుకున్న రెండు ముఖ్యమైన చర్యలను మోడీ వివరించారు. 'కైలాస్ మానస సరోవర్ యాత్ర తిరిగి ప్రారంభమైంది. రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు కూడా నడుస్తున్నాయి' అని అన్నారు. విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించడంపై ఆయన ప్రకటన చేయడం ఇదే మొదటిసారి. 'మన సహకారం రెండు దేశాలకూ చెందిన 2.8 బిలియన్ల ప్రజల ప్రయోజనాలతో ముడిపడి ఉంది. మానవాళి సంక్షేమానికి కూడా ఇది దోహదపడుతుంది. ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకుపోవడానికి మేము కట్టుబడి ఉన్నాం' అని ప్రధాని చెప్పారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ కూడా చర్చల్లో భాగస్వాములయ్యారు. ఉగ్రవాదం ప్రపంచ దేశాలకు ముప్పుగా పరిణమించిందని, దానిపై కలసికట్టుగా పోరాడాలని మోడీ సూచించారు. సమావేశం వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మోడీ తెలియజేశారు. సరిహద్దులో శాంతి, ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు రెండు దేశాలు అంగీకరించాయని చెప్పారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వచ్చే సంవత్సరం భారత్‌లో జరిగే బ్రిక్స్ సదస్సుకు హాజరు కావాల్సిందిగా జిన్‌పింగ్‌ను మోడీ ఆహ్వానించారు.

# సెప్టెంబర్‌లో మరింత వర్షపాతం

(మొదటి తరువాయి)

సాధారణ జీవితానికి అంతరాయం కలిగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉత్తరాఖండ్‌లో చాలా నదులు ఆవిర్భవించాయని, భారీ వర్షపాతం వల్ల వాటికి సంభవించే వరదలు దిగువున్న ఉన్న నగరాలు, పట్టణాలను ప్రభావితం చేస్తాయని చెప్పారు.
వాయువ్య భారతంలో

**2001 తరువాత ఆగస్టులోనే అత్యధిక వర్షపాతం**

వాయువ్య భారతదేశంలో ఆగస్టులో 265 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 2001 తర్వాత ఈ నెలలో ఇదే అత్యధికమని ఐఎండీ తెలిపింది. 1901 తర్వాత 13వ అత్యధిక వర్షపాతమని పేర్కొంది. వర్షాకాలంలో మూడు నెలల్లో ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. జూన్ 1 నుంచి ఆగస్టు 31 మధ్య వాయువ్య భారత్‌లో మొత్తం 614.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా, ఇది సాధారణం 484.9 మి.మీ కన్నా సుమారు 27శాతం అధికం. తీవ్రమైన వాతా వరణ పరిస్థి తుల కారణంగానే అధిక వర్షాలు కురిసినట్టు ఐఎండీ పేర్కొంది.

పంజాబ్‌లో దశాబ్ద కాలంగా ఎప్పుడు లేనంతగా వరదలు ముంచెత్తాయి. వేల హెక్టార్ల వ్యవసాయ భూమి నీట మునిగింది. లక్షలాది మంది నిరాశ్రయు లయ్యారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ములలో క్లౌడ్‌బరెస్ట్‌లు సంభవించాయి.

# చర్చ అసెంబ్లీలో కాదు.. పార్లమెంటులో జరగాలి

(మొదటి తరువాయి)

ఇరుక్కుపోయిందనీ, అందుకే తమ పరిధిలో లేని అంశంపై చట్టం తీసుకువచ్చి బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎంతమంది ఉంటే అంత ప్రాతినిధ్యం ఉండాలని రాహుల్ గాంధీ చెబుతున్నారనీ, అలాంటప్పుడు 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మార్చిలో బిల్లు పాస్ చేసిందానికి, ప్రస్తుత బిల్లుకు తేడా ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.

అప్పుడు చేయని రాష్ట్రపతి, గవర్నర్ ఇప్పుడు సంతకాలు ఎలా చేస్తారని నిలదీశారు. ప్రభుత్వాలు చేసిన చట్టాలు లొసుగులు లేకుండా చేసుకుంటే మంచిదని సూచించారు. కేవలం బీసీ డిక్లరేషన్లు ఇచ్చి వదిలేస్తే సరిపోదనీ, డెడికేషన్ ఉండాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. బిల్లుకు సంబంధించి ఢిల్లీలో ప్రధానమంత్రి దగ్గర అఖిలపక్షానికి సమయం తీసుకోవాలనీ, తాము కూడా మద్దతిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీలో చెప్పులు ఎత్తుకొని పోతారని రేవంత్ అంటున్నారనీ, ఇలా మాట్లాడిన తర్వాత ఎవరు అపాయిమెంట్ ఇస్తారని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్లు తెలంగాణలో ఆమోదం పొందకముందే ఇక్కడి ప్రజల సొమ్ముతో బీహార్లో ముఖ్యమంత్రి తన ఫొటోలతో పత్రిక ప్రకటనలు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం మాట తీరు మార్చుకోవాలని సూచించారు. విధానపరంగా ఎన్ని విభేదాలున్నా తమ పార్టీ మొదటి నుంచి బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. బీసీ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రవేశపెట్టిన సవరణ బిల్లుకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఆ పార్టీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌పై సభలో చర్చ జరగాలని లయన డిమాండ్ చేశారు.

**ద్వంద్వ విధానాలు వీడండి: కూనంనేని**

ద్వంద్వ విధానాలు వీడి బీసీ రిజర్వేషన్ల పోరాటంలో కలిసి రావాలని బీఆర్ఎస్, బీజేపీలకు సీపీఐ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. ఒకవైపు బీసీ బిల్లుకు సంపూర్ణ మద్దతిస్తున్నామని చెబుతూనే 9వ షెడ్యూల్‌లో చేర్చకపోతే బిల్లుకు చట్టబద్ధత రాదని అంటున్నారని విమర్శించారు. ఈ రకంగా రెండు పార్టీలు పూటకో మాట మాట్లాడుతున్నాయని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని చేసే పోరాటానికి బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎందుకు మద్దతు పలకడం లేదని ప్రశ్నించారు. సభలో జరుగుతున్న చర్చ చూస్తుంటే తెరమీద సినిమాలు గుర్తొస్తున్నాయని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమనేది విప్లవాత్మకమైన ముందడుగని కూనంనేని అన్నారు. ఈ పోరాటంలో అన్ని పార్టీలు కలిసి రావాలని కోరారు

**రాజకీయాలు పక్కన పెట్టండి: మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం**

రాజకీయాలు పక్కన పెట్టి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, సీతక్క అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు. పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులపై జరిగిన చర్చ సందర్భంగా వివిధ పార్టీలు లేవనెత్తిన అంశాలపై వారు వివరణ ఇచ్చారు. వెనుకబడిన తరగతులకు ఎలాగైనా 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామని వారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్ణయాలతో బీసీలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు వాటిని సరి చేసేందుకు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను శాస్త్రీయంగా చేపట్టామని తెలిపారు. బీసీ మేధావుల సలహాలు, సూచనల మేరకు కులగణన విజయవంతంగా నిర్వహించామన్నారు. దీనిపై డెడికేట్ కమిషన్ ఏర్పాటు చేసి బీసీల వెనబాటుతనం, ప్రాతినిధ్యం ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫార్సు చేసినట్టు వారు వెల్లడించారు.

# కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ అన్నీ కేసీఆరే

(మొదటి తరువాయి)

కాళేశ్వరం నిర్మించారని కమిషన్ నివేదిక ఇచ్చింది. మూడు ప్రాజెక్టుల్లో సరైన నిర్వహణ లేదు. నిర్లక్ష్యంగా, అక్రమంగా, అసంబద్ధంగా ప్రాజెక్టు కట్టారని కమిషన్ చెప్పింది. ప్లానింగ్, డిజైన్లలోనే కాదు, నిర్వహణలోనూ విఫలమైంది. తీవ్రమైన లోపాలు న్నాయి. కేసీఆర్ నియమించిన రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ ఇచ్చిన నివేదికను సైతం బేఖాతరు చేశారు. తొందరపాటు ఆమో దాలతో ప్రాజెక్టుకు నష్టాలు తెచ్చారు. కేసీఆర్ చెప్పినట్టే చేశామని అధికారులు వాం గ్మూలం ఇచ్చారు. నిబంధనల ను ఉల్లంఘించి కాంట్రాక్టర్లకు మేలు చేశారు. అనుమతులు రాకుండానే పనులు అప్పగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్య లకు పాల్పడట్లేదు. ప్రాజెక్టుల్లో రాజకీయ జోక్యం, నిర్లక్ష్యం ఉంది. మార్గదర్శకాలకు విరుద్ధంగా నిర్మాణాలకు బడ్జెట్ విడు దల చేశారు. ప్రాజెక్టు అంచనా వ్యయం పెంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. కాళే శ్వరం ప్రాజెక్టుకు పెరిగిన ఖర్చు వల్ల రాష్ట్ర ప్రభు త్వానికి ఆర్థికంగా భారీ నష్టం జరిగింద'న్నారు. రూ. 38,400 కోట్లతో ప్రాణహితను చేపడితే, కాళేశ్వ రాన్ని రూ.1.47 లక్షల కోట్లకు పెంచారని చెప్పారు. బీఆర్ఎస్ హ యాంలోనే రాష్ట్రానికి పూర్తి నష్టం జరిగిందన్నారు. కాళే శ్వరం అక్రమాలకు పూర్తిబాధ్యత కేసీఆర్‌దేనని కమిషన్ తేల్చింద న్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కమిషన్ సూచిం చిందని వెల్లడించారు. కేసీఆర్‌పై చట్ట ప్రకారం తగిన చర్య తీసుకునే స్వేచ్ఛ సర్కార్‌కు ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు.

**తేడా లేదు**

డ్యామ్‌కు, బ్యారేజీకి తేడా లేకుండా ప్రాజెక్టు పనులు చేశారని ఎన్‌డీఎస్ఏ నివేదికలో ఉందని మంత్రి విమర్శించారు. మేడిగడ్డలో పూర్తి నీరు నిల్వ చేసి కూలి పోయేందుకు కారణమ య్యారన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రూ. 87,449 కోట్లతో చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరంతో పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిరుపయోగంగా మారాయని, ప్రాణహిత- చేవెళ్లను పక్కకు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని అన్నారు. మూడు బ్యారేజీలు 20 నెలలుగా నిరుపయోగంగా మారాయని వెల్లడించారు. ప్రాణహిత-చేవెళ్ల డిజైన్లను అప్పటి సీఎం మార్చారని కమిషన్ చెప్పిందని వివరించారు. మేడిగడ్డలో బ్యారేజీ నిర్మించవద్దని వ్యాప్కోస్ నిపుణులు చెప్పినా వినకపోవడం వల్లే ఇన్ని సమస్యలు వస్తున్నాయన్నారు. రూ. 38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి రూ. 1.47 లక్షల కోట్లతో కాళేశ్వరం చేపట్టి రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారన్నారు. 2019 నుంచి 2023 వరకు లిఫ్ట్ చేసిన నీళ్లు 162 టీఎంసీలు మాత్రమేనని వివరించారు.

**లిఫ్ట్ చేసినవి 20.2 టీఎంసీలే..**

కాళేశ్వరం నుంచి ఏడాదికి 20.2 టీఎంసీలు మాత్రమే లిఫ్ట్ చేశారనీ, బ్యారేజీలకు జరిగిన నష్టం రాష్ట్రానికి పెనుభారంగా మారిందని మంత్రి తెలిపారు. రూ. లక్ష కోట్లు ఖర్చు చేసినా లక్ష ఎకరాలకు కూడా నీరు అందించలేకపోవడం తీవ్ర నష్టమేనన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర నీళ్లు ఉన్నాయని కేంద్ర మంత్రి ఉమాభారతి లేఖ రాసినా కేసీఆర్, హరీశ్‌రావు పట్టించుకోలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఇలాంటి విపత్తు ఏ రాష్ట్రంలోనూ జరగలేదన్నారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగినప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉందన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై బీఆర్ఎస్ నేతలు ఇష్టమెచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బిల్లు తెచ్చినప్పుడు బీఆర్ఎస్ మద్దతిచ్చిందని ఉత్తమ్‌కుమార్ వివరించారు.

# ఘోష్ కమిషన్ నివేదిక చిత్తుకాగితం

(మొదటి తరువాయి)



వివరిం చారు. కమిషన్ ఆఫ్ ఎంక్వయి రీస్ యాక్టు-1952 ప్రకారం నోటీసులు ఇవ్వకుండా నిబంధనలు పాటించకుండా ఈ నివేదికను ఘోష్ కమి షన్ రూపొందించిందని విమర్శించారు. చట్టబద్ధంగా విచారణ జరగనందునే హై కోర్టును ఆశ్రయించామని వివ రించారు. మాజీ సీఎం కేసీఆర్, తనతోపాటు అధికారులకు 8 బీ ప్రకారం నోటీసు ఇవ్వకుండా కమిషన్లు ఇచ్చే నివేదికలు చిత్తు కాగితంతో సమానమని వ్యాఖ్యానించారు. గతంలో కోర్టులిచ్చిన తీర్పు లను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎమర్జెన్సీ విధించినందుకు మాజీ ప్రధాని ఇందిరాగాంధీపై వేసిన షా కమిషన్‌పై ఆమె, లిబర్ హాన్ కమిషన్‌పై బీజేపీ నేత ఎల్‌కె అద్వానీ కోర్టుకు వెళ్లారని వివరించారు. వారు కోర్టుకెళ్తే ఒప్పు, తాము న్యాయస్థానానికి వెళ్తే తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. 660 పేజీల ఘోష్ కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ పెట్టకుండా ఆపాలంటూ తాను కోర్టును ఆశ్రయించలేదని చెప్పారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అడ్వకేట్ జనరల్ ద్వారా పిటిషన్‌ను తెప్పించుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం విచారణ జరగనందున ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ కోర్టును కోరామన్నారు. తాము సుప్రీంకోర్టుకు వెళ్తే ఆ నివేదిక క్వాష్ అవుతుందనే ఆందోళనతోనే సీఎం రేవంత్‌రెడ్డి కేవియట్ పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. అందుకే ఆదరాబాదరగా ఆదివారం అసెంబ్లీలో చర్చకు పెట్టారని అన్నారు. పీసీ ఘోష్ కమిషన్ తమ హక్కులను కాలరాసిందన్నారు. విచారణను ఎదుర్కొనే పౌరులు, నాయకులు, అధికారులకు హక్కులుంటా యని వివరించారు. నిష్పాక్షికంగా విచారణ జరగలేదన్నారు.


## ప్రజాగ్రహానికి దిగొచ్చిన ఇండోనేషియా సర్కారు

(మొదటి తరువాయి)

దేశంలో పరిస్థితుల రీత్యా చైనా పర్యటనను రద్దు చేసుకున్నట్లు ప్రకటించారు. నిరసనలతో నిర్ణయాలు వెనక్కి ఆగస్టు 25వ తేదీన ప్రారంభమైన నిరసనలు క్రమంగా దేశమంతా వ్యాపించాయి. ఈ ఘర్షణల్లో ఐదుగురు పౌరులు మృతి చెందారు. పెద్ద ఎత్తున చెలరేగిన నిరసనలకు ఇండోనేషియా ప్రభుత్వం దిగివచ్చింది. పార్లమెంట్ సభ్యుల ప్రయోజనాలను రద్దు చేస్తునట్లు ప్రకటించింది. ఆగేయాసియా దేశాల్లో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన దేశం ఇండోనేషియా. గత అక్టోబర్‌లో అధికారం చేపట్టిన ప్రబోవో సబియాంటో ఆర్థికవ్యవస్థ కుదేలైందని ప్రకటించారు. పేదల సంక్షేమానికి కోత పెడుతూ.. మరోవైపు 580 మంది పార్లమెంట్ సభ్యుల గృహ అలవెన్సులను 50 లక్షల రూపియాలకు (రూ.35,000లకు) పెంచుతున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఎంపిలు తీసుకుంటున్న నెలవారీ జీతం కోటి రూపాయలకు ఇది అదనం. సామాన్య పౌరుడి సగటు ఆదాయం కన్నా ఎంపిల గృహ అలవెన్సు 20 రెట్లు ఎక్కువ. ప్రభుత్వం పెంచిన తీరును ఇండోనేషియన్లు వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో సమస్యను శాంతియుతంగా పరిష్కరించకపోతే దేశంలో అశాంతి తలెత్తె ప్రమాదముందని పలు దేశాలు హెచ్చరిస్తున్నాయి..

# శ్రీశైలం 10 గేట్లు ఎత్తివేత

(మొదటి తరువాయి)



ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,624 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగుల వరకు నీరు ఉంది. ఇక ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 203 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతం నుంచి వరద ఉధృతి ఉండటంతో మరికొన్ని గేట్లు ఎత్తే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు.

## 2025 సెప్టెంబర్ 1, సోమవారం తెలుగు పంచాంగం




మాసం -పక్షం
భాద్రపద మాసం
శుక్లపక్షం
తిథి
శుక్ల నవమి: ఆగస్టు 31 మధ్యాహ్నం 12:26 నుండి సెప్టెంబర్ 1 మధ్యాహ్నం 1:58 వరకు
శుక్ల దశమి: సెప్టెంబర్ 1 మధ్యాహ్నం 1:58 నుండి సెప్టెంబర్ 2 మధ్యాహ్నం 3:33 వరకు
నక్షత్రం
జ్యేష్ఠ: ఆగస్టు 31 మధ్యాహ్నం 1:59 నుండి సెప్టెంబర్ 1 మధ్యాహ్నం 3:27 వరకు
మూల: సెప్టెంబర్ 1 మధ్యాహ్నం 3:27 నుండి సెప్టెంబర్ 2 సాయంత్రం 4:55 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:27- 5:13
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:45
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 7:30 - 9:00
యమగండం: మధ్యాహ్నం 10:30- 12:00
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12:31 -1:23, రాత్రి 10:55 - 11:47
వర్జ్యం: మధ్యాహ్నం 12:12- 2:01

## చదరంగంలో రిషిరాజ్ ప్రతిభఅండర్ 12లో ద్వితీయ స్థానం



**ఎలిగేడు, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గోల్డెన్ యూత్, జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన చదరంగం పోటీలో ఎలిగేడు గ్రామానికి చెందిన కేశెట్టి రిషిరాజ్ అండర్ 12 విభాగంలో రన్నర్‌గా నిలిచాడు. రిషిరాజ్‌కు కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పతకం, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, డైరెక్టర్ అనుప్ కుమార్, జగన్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కేశెట్టి జగన్, న్యూరో ఫిజీషియన్ చందా శ్రీనివాసరావు, గోల్డెన్ యూత్ ఆర్గనైజర్ అమ్రీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజిరెడ్డి కుటుంబ సభ్యులకు అండగా ఉంటా

కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం



**వర్ధన్నపేట, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇటీవల మృతి చెందిన పింగిలి రాజిరెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హామీ ఇచ్చారు. వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పింగళి రాజి రెడ్డి ఇటీవల మృతిచెందాడు. ఆదివారం ఆయన దశ దిన కార్యక్రమానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై రాజిరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పింగళి రమేష్ రెడ్డి, ద్రోపతి శ్రీనివాస్ రెడ్డి, లెక్కల వాసుదేవ రెడ్డి, కరిమిళ్ల సంపత్ రావు, జెన్నపురెడ్డి దేవేందర్ రెడ్డి, ప్రభాకర్, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేతల నిరసన

### పోలీసుల అరెస్టు



**కడ్తాల, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 'ఓటర్ అధికార్ యాత్ర'లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై నిరసనగా కడ్తాల మండలంలో బీజేపీ నాయకులు రాహుల్ దిష్టిబొమ్మ దహనం చేశారు. దేశ మాతృమూర్తులపై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ కోరుతూ బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.పోలీసులు ముందస్తు చర్యగా పలువురు బీజేపీ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ నిరసన కార్యక్రమం రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు మండల స్థాయిలో నిర్వహించబడింది.

## రాహుల్ వ్యాఖ్యలపై నిరసన

### వెల్దండలో దిష్టిబొమ్మ దగ్ధం



**వెల్దండ, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాతృమూర్తిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నేతలు వెల్దండ మండల కేంద్రంలోని శ్రీశైలం హైవేపై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. "ఇదేనా కాంగ్రెస్ పార్టీ సంస్కృతి?" అంటూ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. మాతృమూర్తులపై వ్యాఖ్యలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. వెంటనే బహిరంగ క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కురిమిద్ది యాదగిరి, మండల ఇన్‌చార్జ్ బోడ నరసింహ, వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు. ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బీజేపీ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

## తలకొండపల్లిలో బీజేపీ నేతల నిరసన

### పోలీసుల అరెస్టు




**తలకొండపల్లి, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాతృమూర్తిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నేతలు తలకొండపల్లి మండల కేంద్రంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. శాంతియుతంగా నిరసన చేపట్టినప్పటికీ, పోలీసులు ముందస్తు చర్యగా బీజేపీ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.'అక్రమ అరెస్టులు ఎందుకు?" అంటూ బీజేపీ నేతలు పోలీసులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోరేటి నర్సింహా, మండల అధ్యక్షులు రవి గౌడ్, శానమోని పాండు, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి విజయోత్సవ సభను జయప్రదం చేయండి

**రేపల్లె. ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకం- సూపర్ హిట్ అయినందున ఈ పథకాన్ని పురస్కరించుకొని స్త్రీ శక్తి విజయోత్సవ సభకు వేలాది మంది మహిళలు వచ్చి ఈ కార్యక్రమంలో జయప్రదం చేయవలసిందిగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ పత్రిక విలేఖరుల సమావేశంలో తెలియజేశారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతమైన సందర్భంగా సెప్టెంబర్ 2వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఎస్ వి ఆర్ ఎం కాలేజీ ప్రాంగణం, నగరంలో స్త్రీ శక్తి విజయోత్సవ సభకు రేపల్లె నియోజకవర్గ మహిళ సోదరీమణులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయగలరని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహేశ్వరం గడ్డపై సేవాదళ్ జెండా ఆవిష్కరణ



**మహేశ్వరం,ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో సేవా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నరసింహారెడ్డి మరియు మహేశ్వరం నియోజకవర్గం పిసిసి సభ్యులు సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సేవాదళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమాకాంత్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి సేవాదళ్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు చెంపంగి మల్లేష్ తోపాటు సుధాకర్ అశోక్ అంజయ్య కాకి ఈశ్వర్ రాజు నాయక్ గొల్లూరు రాజు సోషల్ మీడియా మహేశ్వరం ఎర్ర నవీన్ కుమార్ దయాకర్ లాజర్ సుభాష్ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆమనగల్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం




**ఆమనగల్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లిపై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ఆమనగల్ చౌరస్తా వద్ద బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్ మాట్లాడుతూ, "వ్యక్తిగత దాడులు చేయడం అశోభనీయం. ఇది రాహుల్ మానసిక స్థాయి పతనాన్ని సూచిస్తుంది," అని విమర్శించారు. అలాగే, "దేశాభివృద్ధిపై స్పష్టత లేకుండా, ప్రజలను తప్పుదారి పట్టించేందుకు మాత్రమే ఆయన ప్రయత్నిస్తున్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలి," అని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, కౌన్సిల్ సభ్యులు, బీజేవైఎం నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయానికి 25 వేల రూపాయల విరాళం అందచేసిన బాలాజీ సింగ్



**చారకొండ, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రేణుక ఎల్లమ్మ దేవాలయం పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట అభివృద్ధి కోసం రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్ 25,000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయానికి 1.10 లక్షల విరాళం



**చారకొండ, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉడతల జగ్గారావు జ్ఞాపకార్థంగా జూపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు 1.10 లక్షల విరాళం అందజేశారు. ఈ విరాళంలో భాగంగా, మెయిన్ రోడ్ నుంచి దేవాలయానికి వీధిలైట్లు ఏర్పాటు కోసం లైట్లు, స్తంభాలు సమకూర్చారు.గ్రామ యాదవ సోదరుల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన భాస్కరరావు, ఆలయ మార్గంలో వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయక మండపాల్లో చల్లా నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు



**మహేశ్వరం, ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని పలు మండపాలను రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి సందర్శించారు. భక్తులతో కలిసి పూజల్లో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు. తిరుమల హిల్స్, శేషాద్రి నగర్, శ్రీ హిల్స్, తిరుమల కాలనీ, గౌతమి నగర్, బడంగ్‌పేట్ శిరిడీ ఎంక్లేవ్ వెల్ఫేర్ కాలనీల్లోని మండపాల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాసరి నారాయణ కాలనీలో గంగమ్మ ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాండు గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కవిత బాల్ రెడ్డి, ముద్ద పవన్, సంతోష్, శేఖర్ రెడ్డి, మురళీధర్, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



**మాడుగుల, ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారత ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాడుగుల మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. "ఇదేనా కాంగ్రెస్ పార్టీ సంస్కృతి? ఇదేనా సంప్రదాయం?" అంటూ నేతలు తీవ్రంగా విమర్శించారు. నేరుగా ప్రధానిని ఎదుర్కోలేక మాతృమూర్తిపై వ్యాఖ్యలు చేయడం దిగజారుడు రాజకీయమని పేర్కొన్నారు. 'వెంటనే దేశ మాతృమూర్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి," అని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నల్ల కాసుల పెద్దయ్య యాదవ్, ఉపాధ్యక్షులు ఎర్కలి కాటం గౌడ్, సిరగోని జంగయ్య, ఈర్లపల్లి మధు, ప్రధాన కార్యదర్శులు మెట్టు శ్రీనివాస్ గౌడ్, పేర్ల హరీష్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జమలాపురం రామ్ కిషన్, మాజీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు పల్లేటి జగన్, యువ నాయకులు ఆది మల్ల గిరి, ఏర్పుల సైదులు, భూపేష్ చారి, విష్ణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని పూజల్లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం సిగిరిపురం గ్రామంలోని బీపీసీఆర్ ల్యాండ్మార్క్ విల్లాస్‌లో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన గణనాథుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో మహేశ్వరం శాసనసభ్యులు, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆమెకు తీర్థ ప్రసాదం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. "గణనాథుడు కోరిన మొక్కులు తీర్చే దేవుడు. ప్రజలందరికీ ఆయుష్షు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థిస్తున్నాను," అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పటేల్ నగర్ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో గణపతి పూజలు..

### హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి...

**అంబర్పేట్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



అంబర్పేట్ డివిజన్ పటేల్ నగర్ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో గణపతి పూజా కార్యక్రమం జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా నగర మాజీ అధ్యక్షులు గౌతమ్ రావు, బిక్షపతి, విజయ్ కుమార్ గౌడ్, యశ్వంత్, నరేష్ గౌడ్, నాగభూషణం చారి తదితరులు హాజరు కాగా, కాలనీవాసులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో నరేందర్ రెడ్డి సేవా కార్యక్రమాలు



**కరీంనగర్, ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పలు మండపాల్లో పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ చేశారు. రాంనగర్ గాయత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపంలో, కట్టరాంపూర్ రామసేన యూత్ మండపంలో, భగత్ నగర్ పాత శివాలయం వద్ద, హరహర నగర్ ప్రాంతంలోని పలు మండపాల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మండపంలో భక్తులతో కలిసి పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని స్వయంగా నిర్వహించారు. "వినాయకుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి" అని నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

## గోకూల్‌నగర్‌లో గణనాథుని దర్శనయిపోస్టర్ ఆవిష్కరణ



**కరీంనగర్, ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కమాన్‌పూర్ మండల కేంద్రంలోని గోకూల్‌నగర్‌లో గణనాథుని దర్శించుకున్న బీజేపీ మండల నాయకులు, ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు ప్రత్యేకంగా ముద్రించిన వినాయక చవితి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌ను గోకూల్‌నగర్ వాసులకు అందజేశారు. మండలంలోని ప్రతి వినాయక మండపానికి ఈ పోస్టర్‌ను పంపిణీ చేయనున్నట్లు యువసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు, గోకూల్‌నగర్ స్థానికులు పాల్గొన్నారు.

## అపెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్యను సన్మానించిననాచారం మున్నూరు కాపు సంఘం...




**నాచారం, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కమిటీ కన్వీనర్ గా ఏకగ్రీవంగా నియమితులైన మీసాల చంద్రయ్య ను నాచారం మున్నూరు కాపు సంఘం ఘనంగా సన్మానించింది. సంగం అధ్యక్షులు పాదం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఆలూరి మహేందర్, కమిటీ కమిటీ అడ్వైజర్ ఆకుల మల్లేశా, అడ్వైజర్ కోట్ల జగన్, కోశాధికారి సగ్గు యాదగిరి, మూల వెంకటేష్, దర్శనాల వెంకటేష్, ఆలూరి శ్రీను, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, రాజిరెడ్డి లు, కొలగని నరసింహ రుద్రారం సాయిలు ఘనంగా సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన నిమ్మశంకర్, తాడేం రమేష్, భద్రయ్య సాదినేని గీత, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

## భక్తిశ్రద్ధలతో గణనాథనికి ప్రత్యేక పూజలు

**కురవి,ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**




కురవి మండలం నల్లెల్ల గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఎస్సీ కాలనీలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి నల్లెల్ల గ్రామం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, వినాయక విగ్రహ దాత నిమ్మలగంటి . కృష్ణమూర్తి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గణేషుడిని ప్రార్థించినట్టు తెలిపారు. తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉండాలి విఘ్నేశ్వరుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజాంపేట్ పార్క్ స్థలం కాపాడిన ఆకుల సతీష్



**నిజాంపేట్, ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బృందావన్ కాలనీలో 23 గుంటల పార్క్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడిన ఆకుల సతీష్, స్థానికుల సహకారంతో ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు మార్గం సుగమం చేశారు. గత నెలలో ఆట సామాగ్రి తొలగించి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన సమయంలో హైడ్రా అధికారులతో కలిసి తక్షణ చర్యలు తీసుకున్నారు. కాలనీ ప్రజలు మాట్లాడుతూ, "9 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ పార్క్ అభివృద్ధికి పైసా కూడా కేటాయించలేదు. హామీలు ఇచ్చి మోసం చేశారు. కబ్జా జరుగుతున్నా పట్టించుకోలేదు," అని ఆవేదన వ్యక్తం చేశారు. 'గణేశ్ దయతో పార్క్ స్థలం కాపాడగలిగాం. లేకపోతే ఈసారి ఉత్సవాలు జరగేవి కావు," అని వారు పేర్కొన్నారు. ఆకుల సతీష్‌కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## గణనాథుడి మండపాల్లో కూన శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గణనాథుడి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్ట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురం, షిరిడీహిల్స్, బాలయ్య నగర్, వివిఎస్ఆర్ అపార్టుమెంట్, సాంస్కృతి ఎంక్లేవ్, అలాగే 126 డివిజన్ జగద్గిరిగుట్ట మండపాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతి మండపంలో గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, స్థానిక అసోసియేషన్ సభ్యులు ఆయనకు శాలువాతో ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "ప్రజలు భక్తి, శ్రద్ధలతో నవరాత్రి పూజలు నిర్వహించి గణనాథుడి ఆశీస్సులు పొందాలి. ఆయన కృపతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు సిఎచ్ బుచ్చిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాధాకృష్ణ, ప్రసాద్, సత్య, నరేష్ గౌడ్, యాదవరావు, నాగేష్, అరుణ్, అభిలాష్ గౌడ్, గురువారెడ్డి, పవన్, సుజీత్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## సుల్తాన్‌పూర్ గ్రామ సమస్యలపై బీజేపీకి వినతి



**సరూర్‌నగర్, ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి బీజేపీ నేతలను ఆశ్రయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బస్తీ దవఖానాలు, అంగన్వాడి కేంద్రాలు లేక పేద ప్రజలు తీవ్రంగా సతమతమవుతున్నారని వారు వాపోయారు.
అలాగే, గ్రేటర్ హైదరాబాద్‌కు సమీపంలో ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేక మహిళలు కాలినడకన మల్లాపూర్ చేరాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. "ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని ఎదుర్కొంటాం," అని శ్రీరాములు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, సీనియర్ నేతలు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, చైతన్య ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం నాయకులు వరికుప్పల కిరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జిలో పేకాట స్థావరంపై దాడి 15మంది అరెస్టు


**సత్తెనపల్లి.ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 30 ఆగస్టు రాత్రి 11.25 నిమిషాలకు సత్తెనపల్లి పట్టణంలోని మన్యం రెసిడెన్సి లాడ్జి నందు రూమ్ నెంబర్ 307 లో పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వాళ్ళను తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించిన సత్తెనపల్లి టౌన్ సిఐ ఎన్ .నాగమల్లేశ్వర రావు. పేకాట ఆడుచున్న 15 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 2,45,670 నగదు,21 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగినది. సత్తెనపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎస్పీ ఆదేశాల మేరకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## మన్ కీ బాత్ సందేశాన్ని శ్రద్ధగా విన్న బీజేపీ నాయకులు



**హుస్నాబాద్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ బూత్ 12లో బీజేపీ సీనియర్ నేత వెల్దండి సంతోష్ నివాసంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన నాయకులు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని శ్రద్ధగా వినిపించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూమన్ కీ బాత్ ద్వారా విద్యార్థులు, క్రీడాకారులు, ఔత్సాహికులకు ప్రోత్సాహం లభిస్తోందని, పూల్వమా వంటి ప్రాంతాల్లో శాంతి నెలకొన్నదని, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాం పాలన నుంచి విముక్తి పొందిన చరిత్రను ప్రధాని గుర్తుచేశారని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా 'వోకల్ ఫర్ లోకల్' నినాదంతో స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చిన విషయాన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల నాగార్జున్, బొడిగే వెంకటేష్, గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్, అనంతస్వామి, నారోజు నరేష్, లకవత్ శారద తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండలో గణనాథుని పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**వెల్దండ, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
:వెల్దండ మండల కేంద్రంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకుడు జంగిలి ఆనంద్ కుమార్ ఆదివారం కుటుంబ సమేతంగా గణనాథుని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరై, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ గణనాథుని ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పార్టీ భేదాలు మరిచి పాల్గొనడం విశేషం. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డాక్టర్ విజితా రెడ్డి, మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ సర్పంచ్ అరుణ ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగయ్య, చంద్రమోహన్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి, మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు కాషారపు వెంకటయ్య, జంగిలి రవి, జంగిలి రామస్వామి, గోరేటి రాజు, జంగిలి శీను, గజిని శీను, పట్టణ అధ్యక్షుడు ఎర్ర శీను, సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, టైలర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో పూజలు నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్



**కరీంనగర్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రగతి నగర్, మిథిలా నగర్, నిజాంపేట బాలాజీ నగర్, బాచుపల్లి, రాజీవ్ గాంధీ నగర్, కౌసల్య కాలనీ తదితర ప్రాంతాల్లో గణేష్ మండపాలను సందర్శించారు. స్వయంగా గణనాథునికి పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో, కాలనీల్లో మన సనాతన ధర్మాన్ని, సంప్రదాయాన్ని మన పిల్లలకు అందించడమే గొప్ప పని. పచ్చాత్య నాగరికతలో కొట్టుకుని పోకుండా మన విశ్వాసాలను కాపాడుకుందాం. ఎంత ఆస్తులు, అంతస్తులు ఉన్నా తృప్తి ముఖ్యం. అది అందించేది భక్తి" అని పేర్కొన్నారు. భక్తి, శ్రద్ధలతో పూజిస్తున్న ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభాకర్ నాయుడు, సిద్దయ్య నాయుడు చిత్రపటాలకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**పాకాల.ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పాకాల మండలం ఈ పాలగుట్టపల్లి, మొగరాల పంచాయతీలకు చెందిన వెంకటరామాపురం, మొగరాల గ్రామానికి చెందిన ప్రభాకర్ నాయుడు, సిద్దయ్య నాయుడు కర్మక్రియలకు ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. ప్రభాకర్ నాయుడు, సిద్దయ్య నాయుడు చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడిషనల్ డైరెక్టర్ ఉమాదేవి పదవి విరమణ కార్యక్రమ ముఖ్యఅతిథి మంత్రి అడ్లూరి లక్ష్మణ్...

**ధన్యవాదాలు తెలిపిన ఉప్పు సత్యనారాయణ ...**





**హైదరాబాద్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి డి.ఉమాదేవి మేడం పదవి విరమణ సందర్భంగా హైదరాబాద్ లోని కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ కార్యక్రమానికి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన విషయం తెలిసిందే. కమిషనర్ ఎన్.క్షితిజ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్లు సి.శ్రీధర్, హనుమంత్ నాయక్, జెడి శ్రీనివాసరెడ్డి మరియు డిడిలు, సిబ్బంది జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్డబ్ల్యూఎంఎస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి డి.ఉమాదేవి పదవీ విరమణ కార్యక్రమానికి మంత్రి విలువైన సమయాన్ని ఇచ్చి హాజరైనందుకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి తను షెడ్యూల్ ను సవరించుకొని పదవి విరమణ కార్యక్రమానికి హాజరు కావడం విశేషమని, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖను అడిషనల్ డైరెక్టర్ సమర్థవంతంగా విజయవంతంగా నడిపి, సేవలు అందించినందుకు గాను మంత్రి అభిమానంతో హాజరయ్యారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పదవి విరమణ సందర్భంగా ఉమాదేవి కు అభినందనలు చెప్పడానికి వచ్చిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దాదాపు గంటన్నర సేపు తన విలువైన సమయాన్ని వెచ్చించి ఆమె సేవలను కొనియాడారని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి హాజరైన డిప్యూటీ డైరెక్టర్లు, డీఎస్సీడీవోలు మరియు సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, అభిమానులు, ఇతర శాఖల నుంచి వచ్చిన సహా ఉద్యోగులు సమక్షంలో మంత్రి స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారని అన్నారు. మనమంతా ఒకే కుటుంబమని, సిబ్బంది అంతా ఫ్యామిలీ లాంటిదని మంత్రి చెప్పటం హర్షనీయమన్నారు. ముఖ్యమంత్రి వద్దనున్న శాఖలను తనకు అప్పగించడం గర్వకారణమని, అధికారులు, సిబ్బంది సహకారంతో, తన మిగతా పదవీకాలంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖకు మంచి పేరు తీసుకువస్తానన్న ఆశాభవాన్ని మంత్రి లక్ష్మణ్ వ్యక్తపరచడం స్వాగతించ తలిచిన విషయమని సత్యనారాయణ అన్నారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ చరిత్రలోనే పదవీ విరమణ కార్యక్రమానికి సంబంధిత శాఖ మంత్రి హాజరవటం మన డిపార్ట్మెమెంట్ కే గర్వకారణం అని అన్నారు. ఈ విధంగా మంత్రితో ఏర్పడిన సాన్నిహిత్యాన్ని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కోసం, మినిస్టీరియల్ సిబ్బంది హక్కుల సాధన కోసం ఉపయోగించుకుందామని ఆయన సూచించారు. తన ఆహ్వానం మేరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరైనందుకు ధన్యవాదాలు ఉప్పు సత్యనారాయణ తెలిపారు.

# ఎక్స్ క్లూజివ్ వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 అవార్డు అందుకున్న కొర్ర కిషన్ నాయక్

**-శ్రీ విఘ్నేశ్వర ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎక్స్ క్లూజివ్ వరల్డ్ బుక్ అవార్డులు.**




**దేవరకొండ ఆగష్టు 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
సమాజంలో సమాచార హక్కు చట్టం పై ప్రజలు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం మరింత పెరిగిందని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కళాభవన్లో శ్రీ విఘ్నేశ్వర ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఎక్స్ క్లూజివ్ వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ - 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాసు సినీ హీరోలు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండలం కొత్త తండా కు చెందిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ చేసిన సేవలను గుర్తించి బ్రహ్మాండ సినిమా హీరో చేతుల మీదుగా ఎక్స్ క్లూజివ్ వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు వెళుతున్న క్రమంలో ఇలాంటి అవార్డు ను అందించడం శుభ తరుణమని వారన్నారు. ఈ అవార్డు అందుకోవడంతోపాటు మరింత బాధ్యత పెరిగిందని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే అధికారం ఉందని ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోనీ ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రజలు సమాజం పట్ల బాధ్యత కలిగిన యువకులు ముందుకు రావాలని ఆయన తెలిపారు.

## ఉల్లంపల్లిలో అభివృద్ధి పనుల జాతరుకాంగ్రెస్ నాయకుల కృషికి ప్రజల ప్రశంస



**హుస్నాబాద్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఉల్లంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి పనుల జాతరకు విశేష స్పందన లభించింది. మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కానవేని శివకుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా 20 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు, 10.50 లక్షలతో ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ, కాశవాడ చిన్న పాఠశాలకు 14.50 లక్షల విలువైన గోడ నిర్మాణం చేపట్టారు. ఇందిరమ్మ పథకం కింద 16 ఇండ్లు మంజూరయ్యాయి మైనారిటీ, ఎస్సీ, బీసీ తెగలకు చెందిన కుటుంబాలు లబ్ధిదారులుగా నిలిచారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో గ్రామానికి రోజూ మూడు ట్రిప్పులు చేసే ఆర్టీసీ బస్సు అందుబాటులోకి వచ్చింది. అనారోగ్యంతో బాధపడుతున్న క్షేత్రగాదులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 13.21 లక్షలు, క్యాన్సర్ బాధిత నాంపల్లి పద్మకు రెండు విడతలుగా 9 లక్షల ఎల్ఓసీ మంజూరయ్యాయి. త్రాగునీటి సమస్య పరిష్కారానికి గత ఏడాది 1.50 లక్షలతో బోరు, మోటార్ పంప్ సెట్ ఏర్పాటు చేశారు. 2025 ఎండాకాలం దృష్టిలో ఉంచుకుని మరో 1 లక్ష మంజూరైంది. పేదలకు పైరగులు లేకుండా, ఎలాంటి డబ్బులు తీసుకోకుండా ఇండ్లు అందించారని గ్రామస్తులు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## గణేష్ మండపంలో చదరంగం పోటీలకు విశేష స్పందన



**కరీంనగర్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ పాత బజార్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గోల్డెన్ యూత్ సౌజన్యంతో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి 150 మందికి పైగా చదరంగం క్రీడాకారులు పాల్గొనడం విశేషం. గెలుపొందిన క్రీడాకారులకు కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్, పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మహేశ్వర్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున పోటీలను విజయవంతంగా నిర్వహించిన గోల్డెన్ యూత్ నిర్వాహకులు అంబ్రిష్, టింకు, జీనియస్ చెస్ అకాడమీకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, డైరెక్టర్ అనుప్ కుమార్, బాలకుటీర్ ఫౌండేషన్ శ్రీనివాస్, కోడూరు ప్రకాష్ గౌడ్, ప్రమోద్ కుమార్, రాపర్తి ప్రసాద్, సృజన్ కుమార్, న్యూరో ఫిజీషియన్ చంద్ర శ్రీనివాస్, తాటిపల్లి సతీష్ బాబు, చీఫ్ ఆర్బిటర్ అరుణ్, రేవిక్, నితిన్, ప్రభుచంద్ర, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# బంజారాలపై పిటిషన్‌కు వ్యతిరేకంగా హుస్నాబాద్‌లో గిరిజన నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం

**హుస్నాబాద్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో గిరిజన సంఘాల నాయకులు నిరసన తెలిపారు. బంజారా, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటీషన్ వేసిన తెల్లం వెంకట్రావు, సోయం బాపురావుల వైఖరిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ బంజారా భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. హుస్నాబాద్ శాసనసభ్యుడు, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ముఖ్యమంత్రిని కలిసేలా చర్యలు తీసుకోవాలని నాయకులు నిర్ణయించారు. పిటిషన్ దాఖలు చేసిన నేతలపై ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజకీయ నాయకుల మద్దతు కోసం సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి, బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్,



బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావులను కలవాలని తీర్మానించారు. గిరిజన మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కలుపుకుని ఉద్యమాన్ని బలోపేతం చేయాలని భావిస్తున్నారు. కోర్టులో కౌంటర్ పిటిషన్ దాఖలుకు సీనియర్ న్యాయవాదుల సహాయంతో చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అవసరమైతే హుస్నాబాద్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉద్యమాన్ని కొనసాగించనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో మాలోత్ బీలు నాయక్, లావుడ్య కిషన్ నాయక్, సరోజన, శారద, భూక్య వీరన్న నాయక్, మాలోతు రామచంద్ర నాయక్, కృష్ణా నాయక్, కైలు నాయక్, భూక్య శ్రీనివాస్ నాయక్, లక్ష్మణ్ నాయక్, భూక్య రమేష్ నాయక్, గుగులోత్ రాంబాబు నాయక్, మోహన్ నాయక్, బిక్షపతి, శంకర్ నాయక్, కాళిదాసు నాయక్, శ్రీనివాస్, భాస్కర్, మాలోతు సత్యం నాయక్, గుగులోత్ తిరుపతి నాయక్, రాజు, ధరావత్ తిరుపతి నాయక్, ఆంబోతు రాజు నాయక్, రేనా నాయక్, లక్పతి నాయక్, వసంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఆరువేల కిలోల నల్ల బెల్లం పట్టివేత





**దేవరకొండ, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో భారీగా నల్ల బెల్లం అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది. నల్గొండ అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ బి. సంతోష్ రెడ్డి సూచనల మేరకు, విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఎన్ఎఫ్టీ నల్గొండ బృందం, దేవరకొండ ఎక్సైజ్ పోలీసులతో కలిసి చెన్నారం ఎక్స్ రోడ్ వద్ద రూట్ నిఘా నిర్వహించారు. ఈ సందర్భంగా TS-34TA-3790 నంబరు కలిగిన ఐషర్ డిసిఎం వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, 200 సంచుల్లో మొత్తం 6,000 కిలోల నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. కేసులో గుంటూరు జిల్లా చెందిన కాళహస్తి చంద్రపాల్‌ను అరెస్టు చేశారు. అంగోత్ రమేష్, అంగోత్ తరుణ్, నారాయణ అనే వ్యక్తులు పరారీలో ఉన్నారు. వాహనంతో పాటు ఒక మొబైల్ ఫోన్ కూడా స్వాధీనం చేసుకున్నారు. దేవరకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ రూట్ వాచ్ ఆపరేషన్‌లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. నరసింహ, కానిస్టేబుళ్లు శేఖర్ రెడ్డి, నాగరాజు, అనిల్ కుమార్, ఎం. కృష్ణ పాల్గొన్నారు.

# బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక విజయం

**– కరీంనగర్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**



**కరీంనగర్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడంపై నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఘనంగా సంబరాలు నిర్వహించారు. బీసీలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీనే అని పేర్కొంటూ, టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుతూ కార్యకర్తలతో కలిసి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చే దిశగా బిల్లు ఆమోదం చారిత్రాత్మక అడుగుగా నిలిచిందని ఆయన తెలిపారు. గతంలో బీసీ బిల్లు ఆర్డినెన్సును బీఆర్ఎస్, బీజేపీలు అడ్డుకున్నాయని, గవర్నర్ ఆమోదం లేకపోవడంతో రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని ఆరోపించారు. అసెంబ్లీ ఆమోదంతో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం సులభమైందని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూబీసీలకు న్యాయం చేయాలంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌తో కలిసి రావాలని సూచించారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే మద్దతు ఇవ్వాలని, వారి నోటికాడి ముద్ద లాక్కునే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు. భవిష్యత్ తరాలు క్షమించవని అన్నారు. ఈ సంబరాల్లో కొరివి అరుణ్ కుమార్, సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖంరోద్దీన్, చర్ల పద్మ, కుర్ర పోచయ్య, శభాన మహమ్మద్, ఆస్థాపురం తిరుమల, నెల్లి నరేష్, పెద్దిగారి తిరుపతి, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, మిరాజ్ షెహన్షా, చింతల కిషన్, చర్ల లింగయ్య, భారీ బషీర్, లింగమూర్తి, ఫహాద్ అజీం, తాళ్లపల్లి శ్రీకాంత్, అంజయ్య, సాయిరాం, ఖలీల్, శిల్ప తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజిక సేవలో శ్రీనివాసుల అద్భుత ప్రయాణం



**కరీంనగర్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని శ్రీనివాసులను ఏకం చేస్తూ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సామాజిక సేవా కార్యక్రమాలు ఊపందుకున్నాయి. 6,580 మంది శ్రీనివాసులను వాట్సాప్ గ్రూపుల ద్వారా కలిపి, రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా తలసేమియా బాధిత పిల్లలకు రక్తం అందించేందుకు ప్రత్యేక రక్తదాతల గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 700 మంది శ్రీనివాస మిత్రులు రక్తదానం చేశారు. తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ అనే ట్రస్ట్‌ను స్థాపించి, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ సేవా గ్రూప్ వచ్చే అక్టోబర్ 26న ప్రపంచ రికార్డు సాధించేందుకు సిద్ధమవుతోంది. మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి, సేవా మార్గంలో ముందుకు సాగాలని శ్రీనివాసులు ఆకాంక్షిస్తున్నారు.

# డాక్టర్స్ కాలనీ శివ సూర్య రామాలయ ప్రాంగణంలో హెూమం...

**పాల్గొన్న వక్కలంక మరియు కార్యవర్గం...**




**దిల్సుఖ్ నగర్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
డాక్టర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్, శ్రీ శివ సూర్య రామాలయ ప్రాంగణములో హెూమములో అష్ట లక్ష్మి గణపతి హెూమము జరిగింది. ఉదయం బ్రాహ్మి ముహూర్త సమయములో అష్ట లక్ష్మి గణపతి హెూమములో ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షుడు వన్నాడీ సునీతా శ్రీనివాస్, విగ్రహాదాతలు సమీల రమేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జిగిని రామమూర్తి, ఉపాధ్యక్షుడు జనార్ధనరెడ్డి, దయాకర్, నగేష్, మహిళా మండలి కోశాధికారి నిత్య, కార్యనిర్వాహక కార్యదర్శి సంధ్య తదితరులు పాల్గొన్నారు. తధనంతరం మధ్యాన్నం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసారు.

# మాల్ గ్రామంలో ఘనంగా ముద్దం గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



**యాచారం ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ముద్దం గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం రోజు ఘనంగా జరిగాయి. దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అనుచరులు చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు కొప్పోల్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ముద్దం గణేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్, బిఆర్ఎస్ నాయకులు చిన్నోళ్ళ చిన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నాల వేణు కుమార్, సికిల మెట్ల కిరణ్ కుమార్, ముద్దం నరసింహ గౌడ్ పాల్గొన్నారు.

# జగిత్యాలలో విశిష్ట సేవలందించిన శ్రీనివాసులకు ఘన సన్మానం



**జగిత్యాల, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాన్ పేట హనుమాన్ దేవాలయం సమీపంలో రాజేశుని శ్రీనివాసు నివాసంలో శ్రీనివాసుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2023లో వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో "మనమంతా శ్రీనివాసులం" పేరుతో ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 6,580 మంది శ్రీనివాసులు చేరి, అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. రక్తదాతల గ్రూప్ ద్వారా ఇప్పటివరకు 700 మందికి రక్తదానం చేయడం జరిగింది. ఈ రోజు జగిత్యాలలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ముగ్గురు శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. పోలీసు శాఖలో సేవలందించిన రాజేశుని శ్రీనివాసు జాతీయ ఇండియన్ పోలీసు మెడల్ అవార్డు అందుకున్న సందర్భంగా, ధర్మపురి వాస్తవ్యుడు గుండి శ్రీనివాసు, రాపర్తి శ్రీనివాసు డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా గాజుల శ్రీనివాసు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్ మాట్లాడుతూశ్రీనివాసుల పేరుతో ఏర్పాటైన గ్రూప్ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని, రాబోయే అక్టోబర్ 26న జరగనున్న ద్వితీయ వార్షికోత్సవాన్ని ప్రతి శ్రీనివాస మిత్రుడు విజయవంతం చేయాలని కోరారు. తలసేమియా బాధిత పిల్లల కోసం నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరంలో ఆరోగ్యంగా ఉన్న ప్రతి శ్రీనివాసు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, కొడిమ్యాల, రాయికల్ ప్రాంతాల నుంచి సుమారు 70 మంది శ్రీనివాస మిత్రులు పాల్గొన్నారు.


# అంతరించిపోతున్న శాలివాహన చేతివృత్తికి ప్రభుత్వం తోడ్పాటు కల్పించాలి



**హుస్నాబాద్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని నాగారం గ్రామంలో శాలివాహన కుల సంఘం ఎన్నికలు నిర్వహించి, నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఇజ్జగిరి బిక్షపతి, ఉపాధ్యక్షుడిగా అనిల్, ప్రధాన కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా చిరంజీవి, క్యాషియర్గా సాగర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూశాలివాహన కులస్తుల చేతివృత్తులు గతంలో శుభకార్యాల్లో కీలకంగా ఉండేవని, అప్పట్లో విపరీతమైన డిమాండ్ ఉండేదని గుర్తుచేశారు. ప్లాస్టిక్, ఇనుప వస్తువుల రాకతో కుమ్మరి వృత్తి క్రమంగా క్షీణించిందని, ఇప్పుడు అది అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వృత్తిని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదరణ చూపించాలని, శాలివాహన సంఘానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. నూతన కమిటీ ఈరోజు నుంచే బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘానికి చెందిన సభ్యులు పాల్గొన్నారు.

# యమగూచికి టైటిల్

**ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్**



**పారిస్ (ఫ్రాన్స్) ఆగస్టు 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
2021, 2022లో ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన జపాన్ షట్లర్ అకానె యమగూచి 2025 వరల్డ్ టైటిల్‌తో ముచ్చటగా మూడోసారి చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో చెన్ యుఫెరు (చైనా)పై 21–9, 21–13తో యయగూచి ఏకపక్ష విజయం సాధించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మలేషియా జోడీ చెన్, వీ విజేతలుగా నిలిచారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పర్యటనకు కరీంనగర్ సిద్ధం

**కరీంనగర్, ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రామచందర్ రావు తొలిసారిగా సెప్టెంబర్ 3న కరీంనగర్ జిల్లాకు పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొండ సత్యలక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించనున్న పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన సందర్భంగా తలపెట్టిన కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని సూచించారు. నియమిత ఇన్‌చార్జులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని కోరారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ శక్తిని ప్రజలకు చాటిచెప్పేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420



హామీల వెనుక ఉన్న మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, కోమల ఆంజనేయులు, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎండి ముజీబ్, దురిశెట్టి సంపత్, దూబాల శ్రీనివాస్, దండు కొమురయ్య, పుప్పాల రఘు, గుజ్జ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన బీజేపీ నేతలు**

ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నేతృత్వంలో ప్రధాని మోదీ ప్రసారం చేసిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని పార్టీ నేతలు వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1947లో దేశానికి స్వాతంత్రం వచ్చినా హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలనలోనే కొనసాగిందని, రజాకార్ల అరాచకాలను అణిచివేసేందుకు ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో చేపట్టి రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేశారని ప్రధాని మోదీ గుర్తుచేశారని తెలిపారు. సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రధాని పిలుపునిచ్చారని పేర్కొన్నారు.

# ఘనంగా శివ భాస్కరరావు పదవి విరమణ సభ...

## హాజరైన ప్రముఖులు..

**మహబూబాబాద్, ఆగస్టు 31**
**(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సర్వీసులో ఎలాంటి రిమార్క్ లేకుండా 39 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు సర్వీసు ను ఏకుల శివ భాస్కరరావు పూర్తిచేసుకుని మహబూబాబాద్ అసిస్టెంట్ షెడ్యూల్డ్ కులాల డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఈరోజు అనగా ఆగస్టు 31వ తేదీ ఆదివారం పదవి విరమణ కార్యక్రమం అంగరంగ వైభవంగా విజయవంతంగా జరిగింది. మహబూబాబాద్ లోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా డిఎస్ఆర్ కాంప్లెక్స్ లో శివ భాస్కరరావు పదవి విరమణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం ఎస్సీ కార్పొరేషన్ ఇడి శ్రీమతి డి.అనసూర్య ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖలో అతిపిన్న వయసులో అనగా 1987లో వార్డెన్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఏకుల శివ భాస్కరరావు





అదే హోదాలో ఆయన సొంత జిల్లా ఖమ్మం ఏజెన్సీ ప్రాంతంలో 39 సంవత్సరాల పాటు ఏకదాటిన వార్డెన్ గా పనిచేశారు. పదోన్నతి పై గత ఆరు సంవత్సరాలుగా మహబూబాబాద్ లో ఏ ఎస్ డబ్ల్యూ ఓ గా పనిచేస్తూ అందరి మన్ననలు పొందిన శివ భాస్కరరావు ఆదివారం పదవి విరమణ పొందడం జరిగింది. విశేషమేమిటంటే సాంఘిక సంక్షేమ శాఖ లో సర్వీస్ లో చేరకముందే అతి చిన్న వయసులో మూడు సంవత్సరాల పాటు సింగరేణిలో ప్రభుత్వ టీచర్ గా పనిచేసి, సాంఘిక సంక్షేమ శాఖలో వార్డెన్ గా సెలెక్ట్ అయి 39 సంవత్సరాల పాటు సేవలను అందించారు. విశేషమేమిటంటే తాను టీచరుగా, వార్డెన్ గా పనిచేసిన కాలంలో తన శిష్యరికంలో చదివిన వసంతం లో ఉన్న విద్యార్థులు ఎందరో నేడు ఉన్నత స్థానంలో ఉన్నారు. వారంతా దాదాపుగా శివ భాస్కరరావు పదవి విరమణ కార్యక్రమానికి విచ్చేసి సర్ప్రైజ్ చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో శివ భాస్కరరావు - సుజాత దంపతుల తో పాటు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శిష్యులు, శ్రేయోభిలాషులు ఎస్సీ డిడి జిల్లా కార్యాలయ సిబ్బంది, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఏఎస్ డబ్ల్యూ ఓ లు అనుకున్న దానికి రెట్టింపుగా హాజరై శివ భాస్కరరావు పదవీ విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆశీస్సులు అందజేసి ఆ దంపతులకు అభినందనలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మూడు రోజుల క్రితం మహిళ మిస్సింగ్..

## -నదిలో దొరికిన మృతదేహం..!

**న్యూఢిల్లీ ఆగస్టు31 (నీలగిరి ఎక్స్ ప్రెస్**
మూడు రోజుల క్రితం కనిపించకుండా పోయిన బెంగళూరు మహిళ మరణించింది. ఆదివారం సౌపర్ణిక నది లో ఆమె మృతదేహం దొరికింది. ఉడుపి జిల్లా కొల్లూరు లోని మూకాంబిక ఆలయం వద్ద బెంగళూరుకు చెందిన మహిళ కనిపించకుండా పోయింది. కొల్లూరు మీదుగా ప్రవహించే సౌపర్ణిక నదిలో ఆదివారం ఆమె మృతదేహం లభ్యమైంది.వివరాల్లోకి వెళ్తే.. బెంగళూరుకు చెందిన వసుధ చక్రవర్తి (45) బెంగళూరు త్యాగరాజనగరలోని సీఆర్ గోవిందరాజులు కుమార్తె. ఆమె తరచూ కొల్లూరులోని మూకాంబిక ఆలయానికి వెళ్లి దేవి






దర్శనం చేసుకుని వెళ్లేవారు. ఎప్పటిలాగే ఆగస్టు 28న కూడా ఆమె సొంత కారులో బెంగళూరు నుంచి కొల్లూరుకు వచ్చారు. ఓ లాడ్జిలో బస చేశారు. మరుసటి రోజున తల్లిదండ్రులు ఆమెకు కాల్ చేయగా స్పందన లేదు. దాంతో వారు హుటాహుటిన కొల్లూరుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు పలుచోట్ల సీసీ కెమెరాలను పరిశీలించారు. స్థానికులను విచారించారు. ఆ రోజు ఆమె చాలా టెన్షన్‌గా కనిపించారని, ఒంటరిగా, వేగంగా వెళ్తూ ఉండగా చూశామని కొందరు చెప్పారు. ఆమె సమీపంలోని సౌపర్ణిక నదివైపు వెళ్లారని, నదిలోకి దూకారని, ప్రవాహంతోపాటు కొట్టుకుపోయారని మరి కొందరు తెలిపారు. దాంతో స్థానిక పోలీసులు, ఫైర్ సిబ్బంది గజ ఈతగాళ్ల సాయంతో నదిలో ఆమె కోసం గాలించారు. చివరికి ఆదివారం నాడు నదిలో ఆమె మృతదేహం దొరికింది. దాంతో పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ఆమె మరణానికిగల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు. ఇది హత్యనా, ఆమె హత్యనా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# డ్రాగన్, ఏనుగు కలిసి ఆడాలి..

## ప్రధాని మోదీతో ద్వైపాక్షిక భేటీలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

**న్యూఢిల్లీ ఆగస్టు31 (నీలగిరి ఎక్స్ ప్రెస్**
షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తో ప్రధాని భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ.. భారత్-చైనా దేశాలు స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమని అన్నారు.ప్రధాని మోదీని మరోసారి కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని జిన్‌పింగ్ చెప్పారు. గత ఏడాది కజన్‌లో ఇరువురి నేతల మధ్య జరిగిన భేటీని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు.. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులని అన్నారు. ఇరు దేశాల్లోని ప్రజల






శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధాల పునరుద్ధరణ బాధ్యతను తాము భుజాన వేసుకున్నామని చెప్పారు. పొరుగు దేశాలుగా తమ మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఇరు దేశాల విజయాలకు దోహదపడే అంశాల్లో డ్రాగన్, ఏనుగు కలిసి రావడం సరైన ఎంపిక అన్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షికంగా స్థిర, దృఢమైన సంబంధాలు దీర్ఘకాలం కొనసాగేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రపంచంలో శాంతి, శ్రేయస్సు కోసం భారత్-చైనాలు బాధ్యత తీసుకోవాలని జిన్‌పింగ్ పిలుపునిచ్చారు.

# చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కమీషనర్ గౌష్ ఆలం



**చిగురుమామిడి,**
**ఆగస్టు 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను శనివారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పరేడ్, స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలు పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి, సీసీటీఎన్ఎస్, రికార్డు నిర్వహణ, పెండింగ్ కేసుల పరిష్కారం, సైబర్ నేరాలపై విజిబుల్ పోలీసింగ్‌కి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామాలను సెక్టార్లుగా విభజించి, పోలీస్ అధికారులను కేటాయించాలని, నూతన కానిస్టేబుళు విధుల్లో అనుభవం పొందాలని సూచించారు. రౌడీ షీటర్లపై నిఘా పెంచాలని, నెలవారీ సమాచారం నమోదు చేయాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ బాగా ఉందని ఎస్సై సాయికృష్ణ, సిబ్బందిని అభినందించారు.తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సదన్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్



**బాలాపూర్,ఆగస్టు 31: (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ కు చెందిన ఇబ్రాం శేఖర్ ను టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. సీనియర్ జర్నలిస్టులు వై యాదగిరి మరియు మహేష్ గౌడ్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా... మహేశ్వరం నియోజకవర్గం నుంచి బాలాపూర్ మండల నివాసి శేఖర్ ని... మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# మాల్ లో శ్రీరాధారాణి ఆవిర్భావ ఉత్సవాలు

## ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలి దేవేందర్ దాస్

**యాచారం, ఆగస్టు31 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని హరేకృష్ణ ప్రచార కేంద్రం నిర్వాహకులు ఇస్కాన్ భక్తులు ప్రొద్దుటూరు దేవేందర్ దాస్ అన్నారు. అంగరంగ వైభవంగా శ్రీరాధారాణి ఆవిర్భావ ఉత్సవాలు యాచారం మండలం మాల్ గ్రామంలో హరేకృష్ణ ప్రచార కేంద్రంలో ప్రొద్దుటూరు దేవేందర్ దాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హరే కృష్ణ ప్రచార కేంద్రం రాధాకృష్ణులకి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజ



అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం దేవేందర్ దాస్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా దేవేందర్ దాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావనతో నడుచుకోవాలని, భక్తితో ఉంటే మంచి పనులు చేయాలనే ఆలోచనలు వస్తాయని తెలిపారు.నిత్యం భగవంతుడిని స్మరించడంతో ప్రతి ఒక్కరి జీవనం సుఖసంతోషాలతో వర్ధిలుతుందన్నారు. భగవంతుడి ముందు అందరూ సమానమేనని, ప్రతి ఒక్కరూ ధర్మాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇస్కాన్ భక్తులు గంధం సత్తయ్య గుప్త, ప్రొద్దుటూరి. రమణ గుప్త , బిజెపి నాయకులు శేఖర్, కనిగిరి గోవర్ధన్ గుప్తా, మరియు పోలే అశోక్ గుప్తా ప్రొద్దుటూరి . సురేందర్ గుప్తా , లక్ష్మణ్ గుప్తా, పోలిశెట్టి సత్యనారాయణ గుప్త, రవి తదితరులు పాల్గొన్నారు.

# నీ బ్యాటింగ్ టెస్ట్ క్రికెట్‌కు అందం



**న్యూఢిల్లీ: ఆగస్టు31 (నీలగిరి ఎక్స్ ప్రెస్**
టెస్ట్ క్రికెట్ సొబగు చటేశ్వర్ పుజార బ్యాటింగ్‌తో మరింత గుభాళించిందని ప్రధాని మోదీ కొనియాడారు. అతడి బ్యాటింగ్ శైలి సుదీర్ఘ ఫార్మాట్ అందానికి అద్దం పడుతుందని ప్రశంసించారు. ఇటీవల టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సౌరాష్ట్ర ఆటగాడికి ప్రధాని లేఖ రాశారు. 'పొట్టి క్రికెట్ ఆధిపత్యం చెలాయిస్తున్న కాలంలో..సుదీర్ఘ ఫార్మాట్ ఆట అందం ఎలా ఉంటుందో చెప్పేందుకు నువ్వే తార్కాణం. వెన్ను చూపని నీ తత్త్వం, గొప్ప సంకల్పంతో గంటలకొద్దీ బ్యాటింగ్ చేయగల సామర్థ్యంతో భారత బ్యాటింగ్‌కు అండగా నిలిచావు' అని ఆ లేఖలో ప్రధాని పొగిడారు. ఈమేరకు మోదీ పంపిన లేఖను పుజార ఆదివారంనాడు సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు.

## బిజినెస్

# ద్విచక్ర వాహనాలపై ఒకే తరహా జీఎస్టీ!

**న్యూఢిల్లీ,**
ద్విచక్ర వాహనాలపై ఒకే తరహా జీఎస్టీని విధించాలని లగ్జరీ బైకుల సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ కోరుతున్నది. జీఎస్టీ హేతబద్ధికరణలో భాగంగా అన్ని రకాల ద్విచక్ర వాహనాలపై 18 శాతం పన్నును విధించాలని సూచించింది. ప్రస్తుతం చిన్న స్థాయి బైకులపై 18 శాతం జీఎస్టీ విధిస్తుండగా, ప్రీమియం బైకులపై 28 శాతం జీఎస్టీతోపాటు పరిహారం సెస్‌ను 1 శాతం నుంచి 22 శాతం లోపు విధిస్తున్నారు. దీంతో ప్రీమియం బైకుల ధరలు అధికంగా ఉండటంతో కస్టమర్లు కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదని, దీంతో కేంద్ర సర్కార్ జోక్యం చేసుకొని ఈ బైకులపై ఒకే తరహా జీఎస్టీని విధించాలని ఐచర్ మోటర్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సిద్ధార్థ లాల్ తెలిపారు.



350 సీసీ కంటే తక్కువ సామర్థ్యం కలిగిన బైకులపై తక్కువ జీఎస్టీని విధంచడంతో ఈ తరహా బైకులకు డిమాండ్ నెలకొంటుందని ఆశిస్తున్నట్టు, అలాగే ఆపై సామర్థ్యం కలిగిన బైకులపై అధికంగా వసూలు చేస్తే ఈ రంగ బైకుల విక్రయాలు పడిపోయే ప్రమాదం ఉందన్నారు.

# వరుసగా మూడో ఏడాది డిష్ టీవీకి జరిమానా

**బిజినెస్**
ప్రముఖ డైరెక్ట్-టు-హౌమ్ (డీటీహెచ్) సేవల సంస్థ డిష్ టీవీ ఇండియాకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. కంపెనీ బోర్డు కూర్పునకు సంబంధించిన నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు గాను, దేశంలోని ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీలు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లు జరిమానా విధించాయి. ఈ వివాదం కారణంగా కంపెనీ జరిమానా ఎదుర్కోవడం ఇది వరుసగా మూడో ఏడాది. జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి గాను సెబీ లిస్టింగ్ నిబంధనలు 17(1), 19(1)/(2)లను ఉల్లంఘించినట్లు గుర్తించామని, ఈ మేరకు ఆగస్టు 29న నోటీసులు జారీ చేశామని ఎక్స్ఛేంజీలు తెలిపాయి. బీఎస్ఈ, ఎన్ఎస్ఈలు వేర్వేరుగా రూ. 5.69 లక్షల చొప్పున జరిమానా విధించాయి. 15 రోజుల్లోగా ఈ మొత్తాన్ని చెల్లించాలని ఆదేశించాయి. గతంలో 2023, 2024 సంవత్సరాల్లోనూ డిష్ టీవీ ఇదే కారణంతో జరిమానాలు ఎదుర్కొంది. ఈ జరిమానా చెల్లిస్తామని డిష్ టీవీ ఒక రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ ఫైన్ వల్ల కంపెనీ ఆర్థిక, కార్యాచరణ కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని స్పష్టం చేసింది. వాటాదారులు డైరెక్టర్ల నియామకాలను ఆమోదించకపోవడం వల్లే బోర్డులో సభ్యుల సంఖ్య తగ్గిందని, ఇది యాజమాన్యం నియంత్రణలో లేని విషయమని కంపెనీ వివరణ ఇచ్చింది. గత కొన్నేళ్లుగా డిష్ టీవీలో ప్రమోటర్లు, వాటాదారుల మధ్య బోర్డు పునర్వ్యవస్థీకరణ విషయంలో తీవ్ర వివాదం కొనసాగుతోంది. సుభాష్ చంద్ర కుటుంబానికి చెందిన ప్రమోటర్ గ్రూప్‌కు, గతంలో అతిపెద్ద వాటాదారుగా ఉన్న యెస్ బ్యాంక్‌కు మధ్య ఈ విభేదాలు మొదలయ్యాయి. ప్రస్తుతం యెస్ బ్యాంక్ తన వాటాను జేసీ ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి విక్రయించినప్పటికీ, వివాదం సద్దుమణగలేదు. దీని ప్రభావంతోనే 2022లో మేనేజింగ్ డైరెక్టర్ నియామకంతో పాటు, రెండు ఆర్థిక సంవత్సరాల నివేదికలను కూడా వాటాదారులు తిరస్కరించిన విషయం తెలిసిందే

# భగ్గుమంటున్న బంగారం ధర.. తులంపై భారీగా పెరిగిన పసిడి!

దేశంలో బంగారం, వెండి ధరలు భగ్గుమంటున్నాయి. రోజురోజుకు దూసుకుపోతున్నాయి. తగ్గినట్లే తగ్గి భారీగా పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానముంది. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యలలో బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటాయి. నిన్న ఉదయంతో పోల్చుకుంటే ఈ రోజు అంటే ఆగస్ట్ 31న తులంపై భారీగా పెరిగింది. ఏకంగా 1640 రూపాయలకుపైగా ఎగబాకింది. ప్రస్తుతం దేశంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఇంకో విషయం ఏంటంటే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.



హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.
ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,05,100 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,350 ఉంది.
ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.
బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.
చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.
కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.
ఇక వెండి ధర కిలోకు రూ.1,21,000 ఉంది. ఇక హైదరాబాద్, కేరళ, చెన్నై రాష్ట్రాలలో మాత్రం కిలోకు రూ.1,31,000 ఉంది. ఇంటే ఇతర రాష్ట్రాలకంటే 10 వేల రూపాయలు ఎక్కువగా ఉంది.

# ఆరు ఫోర్లు, ఆరు సిక్సర్లతో విధ్వంసం.. ఫినిషర్‌గా రెచ్చిపోతున్న రింకూ..!

టీమిండియా స్టార్ రింకూ సింగ్ ఆసియా కప్ ముందు విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. మెగా టోర్నీలో తాను జట్టుకు ఫినిషర్‌గా ఎంతగా పనికొస్తానో చాటుతూ యూపీ టీ20 లీగ్‌లో బౌండరీల మోత మోగించాడు. తనదైన మెరుపు షాట్లతో అలరిస్తూ అర్ధ శతకంతో చెలరేగాడీ హిట్టర్. మూడు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును ఆదుకున్న అతడు.. ఆకాశమే హద్దుగా విరుచుకుపడి ఒంటిచేత్తో గెలిపించాడు. రింకూ సుడిగాలి ఇన్నింగ్స్‌లో ఆరు ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉండడం విశేషం. ఐపీఎల్‌తో పవర్ హిట్టర్ ట్యాగ్ సొంతం చేసుకున్న రింకూ సింగ్ యూపీ టీ20లో రెచ్చిపోయాడు. మీరుట్ మ్యావెరిక్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న రింకూ తనదైన స్టయిల్లో చెలరేగి కాశీ రుద్రాస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. 136 పరుగుల ఛేదనలో 26కే మూడు వికెట్లు పడిన వేళలో క్రీజులోకి వచ్చిన ఈ లెఫ్ట్ హ్యాండర్ వీరకొట్టుడు కొట్టాడు. తొలి 20 బంతుల్లో ఏడు రన్స్ చేసిన రింకూ ఆ తర్వాత గేర్ మార్చాడు. స్వీప్ షాట్లు, ఆఫ్ సైడ్ బౌండరీలతో అలరించి అర్ధ శతకం సాధించాడు. ఆ తర్వాత కూడా అదే దూకుడు కొనసాగించి కేవలం 48 బంతుల్లోనే 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 78 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును విజయ తీరాలకు చేర్చాడీ ఫినిషర్. అటల్ బిహారీ బౌలింగ్‌లో వరుసగా 6, 4, 6, 6 కొట్టడం మ్యాచ్‌కే హైలెట్. రింకూ విధ్వంసంతో మీరుట్ మ్యావెరిక్ 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. ఈ ఒక్క మ్యాచ్ అనేకాదు.. ఈ లీగ్‌లో రింకూ ధనాధన్ ఇన్నింగ్స్‌లతో హడలెత్తిస్తున్నాడు. ఇప్పటివరకూ ఏడు మ్యాచుల్లో ఈ స్టార్ బ్యాటర్ 107.52 స్ట్రయిక్ రేటుతో 295 రన్స్ సాధించాడు.






# 18 ఏళ్లకే మెరుపు సెంచరీ..

### విధ్వంసక ఆటతో చరిత్ర సృష్టించారిలా..!

పొట్టి క్రికెట్‌లో దంచికొట్టుడే మంత్రగా ఆడుతున్నారు ఈతరం బ్యాటర్లు. ఐపీఎల్ నుంచి కరీబియన్ ప్రీమియర్ లీగ్ వరకూ తమ విధ్వంసక ఆటతో శతకాలు బాదేస్తూ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తున్నారు హిట్టర్లు. ఇంగ్లండ్ గడ్డ మీద జరుగుతున్న 'ది హండ్రెడ్ లీగ్'లోనూ సెంచరీల పర్వం లిఖిస్తున్నారు కొందరు. పురుషులకు దీటుగా ఆకాశమే హద్దుగా ఆడుతున్న మహిళా బ్యాటర్లు మూడంకెల స్కోర్‌తో రెచ్చిపోతున్నారు. వంద బంతుల ఈ లీగ్‌లో 'మేమూ రికార్డులు బ్రేక్ చేయగలం' అని చాటుతూ సెంచరీతో చరిత్ర సృష్టించారు ఈ ఇద్దరు. ఒకరు ఇంగ్లండ్ స్టార్ టమ్మీ బ్యూమంట్‌దీ కాగా.. మరొకరు ఆ దేశానికే చెందిన 18 ఏళ్ల డవినా పెర్రిన్. ఈ లీగ్ చరిత్రలో టాప్ -5 వేగవంతమైన శతకం బాదిన బ్యాటర్ల జాబితాలో ఈ ఇద్దరూ చోటు దక్కించుకోవడం విశేషం. ఈమధ్యే పాపులర్ అవుతున్న ది హండ్రెడ్ లీగ్‌లో సెంచరీల మోత మోగిస్తున్నారు బ్యాటర్లు. ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల కెప్టెన్ హ్యారీ బ్రూక్ నార్తర్న్ సూపర్ చార్జర్స్ తరఫున 41 బంతుల్లోనే వంద కొట్టి రికార్డు నెలకొల్పగా.. డవీనా పెర్రిన్ బౌలర్లను ఊచకోత కోస్తూ శతకంతో చెలరేగింది. నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌కు ఆడుతున్న ఈ యువ బ్యాటర్ ఎలిమినేటర్ పోరుతో సివంగిలా పంజా విసిరి 42 బంతుల్లోనే సెంచరీకి చేరువైంది. తద్వారా మహిళల ది హండ్రెడ్ లీగ్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిందీ డేరింగ్ హిట్టర్. పెర్రిన్ కంటే ముందు టమ్మీ బ్యూమంట్ ఈ లీగ్‌లో వంద కొట్టింది. రెండేళ్ల క్రితం 'ది వెల్ష్ ఫైర్' జట్టు తరఫున ఈ రైట్ హ్యాండర్ 52 బంతుల్లో శతక గర్జన చేసి.. తొలి సెంచూరియన్‌గా రికార్డు పుస్తకాల్లో చేరింది. కానీ.. ఐదో సీజన్‌లో పెర్రిన్ ఆమె రికార్డును బద్ధలు కొడుతూ వేగవంతమైన శతకంతో సరికొత్త చరిత్ర లిఖించింది. ఇప్పటివరకైతే మహిళల ది హండ్రెడ్ లీగ్‌లో సెంచరీ బాదింది ఈ ఇద్దరు మాత్రమే.



**టాప్ -5 సెంచరీలు..!**
పురుషుల, మహిళల ది హండ్రెడ్ లీగ్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టింది ఎవరంటే..హ్యారీ బ్రూక్ (నార్తర్న్ సూపర్‌ఛార్జర్స్) -41 బంతుల్లో, డవీనా పెర్రిన్ (నార్తర్న్ సూపర్‌ఛార్జర్స్) - 42 బంతుల్లో, విల్ జాక్స్(ఓవల్ ఇన్విసిబుల్స్) - 47 బంతుల్లో, విల్ స్మీడ్ (బర్మింగ్‌హమ్ ఫీనిక్స్) - 49 బంతుల్లో, టమ్మీ బ్యూమంట్(ది వెల్ష్ ఫైర్)- 52 బంతుల్లో వంద కొట్టేశారు.

## స్పోర్ట్స్

# ఉత్కంఠ పోరులో జపాన్‌పై విజయం..

### సూపర్ 4కు చేరువైన టీమిండియా



స్వదేశంలో జరుగుతున్న హాకీ ఆసియా కప్ లో భారత జట్టు జోరు కొనసాగిస్తోంది. తొలి పోరులో చైనాను చిత్తు చేసిన టీమిండియా ఈసారి జపాన్‌కు చెక్ పెట్టింది. ఆదివారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, మన్దీప్ సింగ్ అద్భుతంగా రాణించడంతో 3-2తో గెలుపొందింది. వరుసగా రెండు విజయాలతో భారత్ సూపర్ 4కు చేరువైంది. గ్రూప్ ఏలో అగ్రస్థానంలో ఉన్న హర్మన్‌ప్రీత్ సేన సోమవారం కజకిస్థాన్‌తో తలపడనుంది. ఆరంభ మ్యాచ్‌లో చైనాపై గెలిచినా.. మెరుగైన ప్రదర్శన చేయలేదు భారత ఆటగాళ్లు జపాన్‌పై మాత్రం టాప్ గేర్‌లో ఆడారు. ఆట మొదలైన నాలుగో నిమిషంలోనే మనుదీప్ సింగ్ తొలి గోల్ అందించాడు. ఆ తర్వాతి 60 సెకన్లలోనే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచాడు. మూడో అర్ధ భాగంలో జపాన్ గోల్‌తో ఖాతా తెరిచింది. అయితే.. మరోసారి సారథి హర్మన్‌ప్రీత్ గోల్ చేయగా భారత్ 3-1తో స్పష్టమైన ఆధిక్యంలోకి వెళ్లింది. మరికాసేపట్లో ఆట ముగుస్తుందనగా జపాన్ గోల్ చేసినా ఫలితం లేకపోయింది. ప్రత్యర్థి ఆటగాళ్లు మరో గోల్‌కు ప్రయత్నించినా.. ఢిఫెండర్లు అద్భుతంగా రాణించి వాళ్లకు చెక్ పెట్టారు.